


-ఖండవిల్లి సాంబశివరావ్

ఆనాడు విక్టోరియా జానికోన్నత పాఠశాలలో పేరెంట్సు అసోసియేషను మీటింగు ఏర్పాటు చేయబడింది. మెంబర్లు కార్ల మీద, స్కూటర్ల మీద, కుబేర వాహనాల మీద, నటరాజ సర్వీసు మీద ఉత్సాహంగా వచ్చారు.

వచ్చిన మెంబర్లకు హెడ్‌మిస్ట్రెస్సు మిస్ మేరీ అల్పాహార విందు ఇచ్చి మీటింగు ప్రారంభించింది. దీర్ఘచతురస్రాకారంతో సుదీర్ఘంగా ఉన్న బల్ల చుట్టూ కాళ్ళూ చేతులు విరిగి ఒరిగిన కుర్చీలలో బహు జాగ్రత్తగా కూర్చుని బాలెన్సు కాపాడుకుంటూ గౌరవ సభ్యులు ఉపన్యాసాలు యథాశక్తిగా ఇవ్వసాగారు. అధిక సంఖ్యాకులు—ఈ స్కూలు అతి పురాతన మయిందని, జాంబవంతుడు ఈ స్కూలులో విద్యనభ్యసించే వాడని, ఈ స్కూలు దినదిన ప్రవర్ధమానము అవుతూనే ఉందని, చాకుల్లాంటి హెడ్ మిస్ట్రెస్సుల్నీ, మిస్ట్రెస్సుల్నీ ఏరి ఈ స్కూలుకు వేయడమే ఈ అభివృద్ధికి ప్రధాన కారణం అని ప్రశంసల వర్షం హోరున కురిపించారు.

"పిల్లల అభివృద్ధి కోసం వీరు ఉపాధ్యాయులు పడుతూన్న బాధ, చూపుతూన్న శ్రద్ధ నభూతో న భవిష్యతి" అని ఒక పత్తి మెంబరు వానా అవస్థ పడి చెప్పాడు.

"ఈ స్కూలు మన జిల్లాకే కాదు, మన రాష్ట్రానికే గర్వకారణం అని చెప్పటానికి నేను గర్విస్తున్నాను" అని మహా గర్వం ప్రకటించి కుర్చీలో కూర్చుని కింద పడ్డాడు గర్వారావు.

గౌరవ సభ్యులు గాభరాగా కుర్చీల్లోంచి జాగ్రత్తగా లేచి గర్వంగా పడిపోయిన గౌరవ సభ్యుణ్ణి భద్రంగా లేవదీసి, మొహం తిరిగి పడిపోయారన్న అనుమానంతో మిగిలిపోయిన గోల్డ్ స్పాట్ సీసాలోని ఆరెంజినీటిని ముఖం మీద కొట్టారు. గర్వారావు అదేం పట్టని చెయ్యి ఊపాడు. గౌరవ సభ్యులు అతణ్ణి మళ్ళా ఆ విరిగిన కుర్చీలోనే కూర్చోపెట్టి, "తెలివి వచ్చిందా? దెబ్బలు తగల్లేదు కదా? సోడా తెప్పించమంటారా? ఇంటికి కబురు చేయమంటారా? డాక్టర్ని రప్పించమంటారా?" అంటూ అడుగుతూన్న ప్రశ్నలకు మందహాసం చేసి, షాకులోంచి తెప్పరిల్లి, "ఉపన్యాసాలు కానీయండి" అని నీరసంగా లైన్ క్లియర్ ఇచ్చాడు.

వామనరావు లేచి హెడ్‌మిస్ట్రెస్సును ఉద్దేశించి, "ఈ మెంబర్లు వెలిబుచ్చిన అభిప్రాయాలతో నేను ఏమాత్రం ఏకీభవించలేను. టీచర్ల గురించి, స్కూలు గురించి గౌరవసభ్యులు చెప్పింది అంతా అబద్ధం. అంతా ముఖప్రీత్యర్థమే. ఈ అబద్ధాలూ, ఈ పొగడ్తలూ చాలా అనర్థదాయకాలు" అన్నాడు. అందరూ ఒక్కసారి నల్లబడ్డారు. నల్లవాళ్ళు తెల్లబడ్డారు. ఆ నల్ల మెంబర్లలో ఒకడయిన సింహాచలం దిగ్రేట్ మీసాలు నలిపి ఉగ్రుడయి, "వామనస్రావు చెప్పిందే సుద్ద అబద్ధం. . . మేం చెప్పిందే సుద్ద నిజం. ఇష్టం వచ్చినట్టు మాట తూల్గొస్తే మెడ పిసికేస్తా" అన్నాడు పులిలా.

"కోడిపెట్టదా?" అన్నాడు వామన రావు సింహంలా. పరిస్థితి విషమిస్తూంటం జని గ్రహించిన వరాలచెట్టి నెత్తిమున్న టోపీ సర్దుకుని ఇద్దర్నీ వెనక్కు తగ్గమని కోరి, అహింస గొప్పతనాన్ని బోధించి, సింహాచలం చెవిలో మహాత్ముడార్చి, "ఈ ఓమన్రావు గొప్ప వస్తాదు. మనిషి చాలా యోగ్యుడు. ఆయనతో తగాదా లాడితే నీ మెడే పిసికేస్తాడు. పిండి మిల్లు హాయిగా నడుపు

ఉంటూ ‘బతుకు, బాబూ’’ అని సలహా ఇచ్చి సింహాచలానికి చెమట పట్టించాడు.

సింహాచలం చెమట బాగా తుడుచుకొని ధైర్యం పుంజుకొని, “నాకు ఆడు యమధర్మరాజయినా భయం లేదు, చెట్టీ. . . తెలుసా?” అని అరిచి బల్ల గుద్దేశాడు.

చెట్టి హడిలిపోయి “ఏ కర్మ” అనేసి కదిలేశాడు.

“నన్నేం అనుకున్నా, నా కేం భయం లేదు. నేను చెప్పిన విషయం మాటికి మూరుపాళ్ళు సత్యం. ఈ స్కూలు టెన్త్ క్లాసు పరీక్షా ఫలితాలు చూస్తే జ్ఞానం ఉన్న ఎవడికయినా మొహం తిరిగి పోతుంది. దానికి కారణం అందరికీ తెలిసిందే. దాన్ని తిరిగి నేను చెప్పి ఎవర్నీ బాధించ దలుచుకో లేదు’’ అన్నాడు వామనరావు.

“అలా అంటూనే బాధిస్తున్నారు. అంతకూ మీ రనేది ఏమిటి?” అన్నాడు అప్పంనాయుడుగారు.

“స్కూలు చదువు గురించి, టీచర్ల ప్రతిభా విశేషాల గురించి చర్చించటం ఉత్త అవివేకం అంటాను నేను. చదువు గురించి చర్చించడం తెలివి తక్కువ వాళ్ళు చేసే పని’’ అన్నాడు వామనరావు.

“అసలు మన్వే మంటావయ్యా? అరుజంటుగా సెప్పవయ్యా చంపక’’ అన్నాడు సింహాచలంమీసాలు కరిచేస్తూ.

“సింహాచలం వంటి మేధావులకి ఇలాంటి ప్రసంగాలు బాధాకరాలే. అయినా, చేయక తప్పదు. చదువు గురించి నేను చర్చించదలుచుకోలేదు. నేను ఒక్కటి మిమ్మల్ని అడుగుతున్నాను’’ అన్నాడు వామనరావు.

“ఒక్కటి కాదు, రెండడగండి’’ అన్నాడు, వరా లిచ్చే దేవుడిలా ఒక మెంబరు.

“స్కూలు బిల్డింగు ఎలా ఉందో చూశారా?’’ వామనరావు ప్రశ్న.

“వారేవా! వారేవా! నాకీ దిల్‌కీ వచ్చిన ప్రశ్నా!’’ అన్నాడు బుల్ బుల్ మియా పిల్లి గెడ్డం దువ్వుతూ.

“మన మీటింగుకూ, ఆ ప్రశ్నకీ సంబంధం లేదు’’ అన్నాడు ఒకాయన.

“ఉంది. ఉండబట్టే ఆ ప్రశ్న వేశాను.’’ వామనరావు అన్నాడు.

“చొప్పదంటు ప్రశ్నలు వేసి చంపేస్తున్నాడు’’ అన్నాడు సింహాచలం.

“మీరు మీటింగుకు రావడం, సరదాగా ఉపన్యాసాలు ఇవ్వడం, ఖుషీగా వెళ్ళిపోవడం వరకే చేస్తున్నారు. స్కూలు గదుల్లోకి వెళ్ళి మీ రెవరూ చూడనట్లు కనబడుతూంది’’ అన్నాడు వామనరావు.

“చూడలేదయ్యా. ఏం చేస్తావు?’’ అన్నాడు సింహాచలం.

“ఏం చేస్తానా? వివరిస్తాను. ఈ స్కూలుకు మన పిల్లల్ని పంపిస్తున్నాం. స్కూలు బిల్డింగుని చూస్తే పిల్లల్ని స్కూలుకి ఎలా పంపడం అని భయం వేస్తూంది. కొన్ని గదుల్లో వాసాలూ, పెండేబద్దలూ పుచ్చిపోయాయి. కొన్ని గదుల్లో పెంకులు జారిపోతున్నాయి. గది గోడలన్నీ కన్నీటి చారికలతో బిల్డింగు పరిస్థితిని ప్రదర్శిస్తున్నాయి. గదుల్లో నేల గోతులు పడిపోయింది. ఏమండీ, మేరీగారూ! నేను చెప్పిన దానిలో అబద్ధం ఉందా?’’ అడిగాడు వామనరావు.

మిస్ మేరీ—“నిజమే’’ అంది.

“ఈ మధ్య వర్షాలు ఎక్కువ పడటం చేత బిల్డింగు అలా అయిపోయింది’’ అన్నాడు వరాలచెట్టి.

“రిపేరీలు ఎందుకు చేయించ లేదమ్మా?’’ అన్నాడు సింహాచలం.

“మీది ఆఫీసర్ల దృష్టికి అనేక సార్లు తెచ్చాం. ఇంకా తెస్తాం’’ అన్నది మిస్ మేరీ.

“పడిపోతూన్న బిల్డింగులోకి పిల్లల్ని పంపటం అంటే ఏ తండ్రీ అంగీకరించడు. మరో స్కూలుకి పంపించటం అంటే దుస్సాధ్యం. ఈ పరిస్థితిలో మనం చేయగలిగింది ఒక్కటే ఒక్కటి!’’ వామనరావు అన్నాడు.

“అదేదో సెలవియ్యండి.’’ ఒక మెంబరు అన్నాడు.

“స్కూలు బిల్డింగుని అర్జెంటుగా రిపేరు చేయించాలి అందరం కలిసి.’’ వామనరావు అన్నాడు.

అందరి గుండెలు “గుభేల్, దభేల్’’ మన్నాయి. ఎవరి నోటా మాట లేదు.

“నేను ఓ వంద రూపాయలు రిపేర్ల నిమిత్తం విరాళం ఇస్తున్నాను’’ అన్నాడు వామనరావు.

అందరూ చప్పట్లు కొట్టారు.

“మిగతా మెంబర్లుకూడా విరాళాలు ప్రకటించాలని కోరుతున్నాను. . .’’

“ఏం పని లేకపోతే సరి!’’ ఒకాయన కోప్పడ్డాడు.

“పిచ్చోడిలా ఉన్నాడ్రేవ్!’’ మరో తండ్రి అన్నాడు.

“ఈ మీటింగం బలేగా ఉందే!’’

“ఇటుపైని నేను రానే రాను చందాల మీటింగుకి.’’

“నేనూ రాను, ఇలా విరాళా లడిగితే.’’

“నేను మాత్రం వస్తానా? బియ్యం కొనుక్కుందికే పిక్కలు లేక చస్తుంటే ఈ చందాలేమిటయ్యా?’’

వరాలచెట్టి వణుకుతూ, “ఓమన ప్రావుగోరూ! ఈ బిల్డింగు ప్రభుత్వం వారిది. దీన్ని బ్రిటీషోడు కట్టించాడు. దీనికి చందాలు ఏసుకుని రిపేరీలు చేయిస్తే ప్రభుత్వం పరువు నష్టం దావా ఏసేసి సావగొట్టేస్తాది. అందుచేత మనం అందరం కలిసి ఓ మహాజరు పెడదాం ప్రభుత్వానికి, రిపేరీలు చేయించమని. బాగుందా’’ అన్నాడు టోపీ సర్దుకుంటూ.

“ఎక్సలెంటు ఐడియా! అందుకే అచ్చెట్టయినా కోమిట్నే కొనమన్నారు పెద్దోళ్ళు! సెట్టిని నేను సెకండు చేస్తున్నా’’ అన్నాడు కిర్రు పెడుతూన్న కుర్చీలోంచి సింహాచలం.

“ఇది ప్రభుత్వం తాలూకు బిల్డింగా?’’ అన్నాడు వామనరావు ఆశ్చర్యంగా.

“మరేటనుకున్నారు!’’ అన్నాడు వరాలచెట్టి.

“అయితే, ప్రభుత్వానికే మహజరు దాఖలు చేద్దాం—అర్జెంటుగా రిపేర్లు చేయించమని’’ అన్నాడు వామనరావు.



"అలాగన్నారు మహా భేషుగ్గా ఉంది. దానికి మీరే నడుం కట్టాలి." ఓ మెంబరు సూచించాడు.

"మీరందరూ అలా కోరితే నేనే ఆ పనికి పూనుకుంటాను. నేను వెన కాడను. ఓ మంచి పని చేయడం అంటే నాకు మహా సరదా" అన్నాడు వామనరావు.

"అందుకే మీరే నిలబడాలని కోరు తున్నాం." వరాలచెట్టి అన్నాడు.

"ఈ శుభసమయంలోనే మరొక విషయంకూడా మీకు చెప్పదలిచాను." వామనరావు అన్నాడు.

"చెప్పండి, బాబూ, చెప్పండి." ఒకాయన కోరాడు.

"స్కూలుమధ్య బకాసురుడులా ఉన్న ఆ వేపచెట్టును చూశారా? అది వంగి పోయింది. ఏ క్షణంలో కూలిపోతుందో ఎవరూ చెప్పలేరు. ఆ చెట్టు ఉండడం చాలా ప్రమాదం. దాన్ని తక్షణం కొట్టించేయాలి. లేకపోతే పిల్లలకు ముప్పు." వామనరావు చాలా ఆవేశంతో అన్నాడు.

"ఈయనకి అన్నీ భయాలే. ఆ చెట్టు అలాగే ఎంతో కాలం నుంచి ఉంది. ఆ చెట్టుకు అందరూ పూజ చేస్తున్నారు. అది విరగడం అసంభవం." ఒకాయన బల్ల గుద్ది చెప్పాడు.

"వేపచెట్టు గాలి చాలా ఆరోగ్య ప్రదం!"

"వేపచెట్టు సాక్షాత్తు అమ్మవారు!"

"వేపపండు చాలా రుచిగా ఉండి పైత్యాన్ని పోగొట్టుతుంది."

"వేపపువ్వు క్రిమిసంహారిణి."

"వేపపుల్ల పలుతోమటానికి బహు శ్రేష్ఠం."

"వేపాకు పుళ్ళకు బాగా పనిచేస్తుంది."

"వేపచెక్క నీరు ఒంటికి చాలా మంచిది."

ఇలా వేపచెట్టు గొప్పతనాన్ని కీర్తించి, దాన్ని కొట్టి పారేయటం మహా పాపం అని గౌరవసభ్యులు పలు తీరుల వాపోయారు.

వామనరావు వారి నందర్నీ తన వాదనతో ఓడించి చెట్టును కొట్టించ టానికి సంసిద్ధుడయేసరికి మిస్ మేరీ అందుకు అభ్యంతరం తెలిపి, "ఆ చెట్టును కొట్టడానికి మనకు హక్కు లేదని, ప్రభుత్వం వారికి వ్రాసి దానిని చంపుటకు ఏర్పాటు చేయించాలి" అని తెలిపింది.

"చెట్టు విరిగి పసిపాపల మీద పడి ప్రాణాలు బలిగొన్నాక మనం చేసేదేమీ లేదు, మేరీగారూ! మంత్రాలకు చింత కాయలు, మహజర్లకు పనులు తొందరగా జరుగుతాయి అనుకోవడం అజ్ఞానం" అన్నాడు వామనరావు ఉద్రేకంతో.

"మొన్న కరీంనగర్‌లో మంత్రాలు చదివి సింతకాయలు, ఉసిరికాయలు రాల్పించారని నా బావమరిది ఉత్తరం రాశాడు. ఈ ఓమన్రావు. ఎడదిడ్డం అంటే పెడదిడ్డం అంటారు — ఇదేటి కరమమో గాని" అన్నాడు నెత్తి కొట్టు కుంటూ సింహాచలం.

"ఓమన్రావుగోరూ! ఈ మధ్యను పిటీషను పెట్టటం తడవు. పనులు జరిగిపోతున్నాయట, నిమిషాల్లో. పనులు జరగవని మీరేం అధైర్య పడకండి. వెంటనే మహజరు తయారు చేసి ప్రభుత్వానికి పంపండి. నా మాట వినండి" అన్నాడు వరాలచెట్టి.

"సరే, అలాగే చేద్దాం. ఇంతకూ మహజరు ఎవరికి పెట్టాలి?" అన్నాడు వామనరావు.

మిస్ మేరీ రికార్డులు చూసి, "రోడ్ల భవనాల శాఖ కింద ఈ బిల్డింగు ఉంది. వారికి వ్రాయాలి" అంది.


మెంబర్లందరూ ఈ ఉద్యమానికి వామనరావుని సారథ్యం వహించవలసిందిగా కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. వామనస్తుతిచేశారు.

"ఈ బిల్డింగు రిపేరు అయ్యేదాకా, ఈ వేపచెట్టును పడగొట్టించేదాకా నేను నిద్రపోను" అని శంఖం ఊదాడు వామనరావు.

అంతటితో మీటింగు ముగిసింది, గాలివానలా.

ఆ మరునాడే శపథం ప్రకారం వామన రావు నడుం బిగించి, రో. భ. శాఖ (రోడ్ల భవనాల శాఖ) ఆఫీసర్లకు విక్టోరియా స్కూలు బిల్డింగుకు ఓ దశాబ్దం నుంచి రిపేర్లు లేవని, ఒక పుష్కరం నుంచి సున్నం లేదని, రీపర్లు పుచ్చిపోయాయని, పెంకులు ముసలాడి పళ్ళలా రాలిపోతూ ఉన్నాయని, అన్నిటి కన్నా స్కూలులో బ్రహ్మ రాక్షసిలా ఉన్న వేపచెట్టు వంగిపోయి పడిపోతూ ఉందని, ఏ క్షణంలో అయినా పేలకూలి విద్యార్థుల ప్రాణాల్ని హరిస్తుందనీ, ఈ పరిస్థితుల్లో పిల్లల్ని స్కూలుకి పంపటం మహా ప్రమాదం అనీ, పంపని చో హాజరు గైరుహాజ రవుతుందనీ, అటెండెన్సు చాలకపోతే పాసవటం


టాన్‌టెక్స్
మీకు ఖచ్చితంగా
సరిపోతుంది



సౌమ్యమైన ప్రత్తితో నేత.
గొప్పదైన పీల్చుకునే శక్తి.
అమోఘ తయారు.
ఇదే టాన్‌టెక్స్ రహస్యం.
దృఢమైనది, ఆహ్లాదనీయంగా
వుంటుంది.

టాన్‌టెక్స్ విస్తృత శ్రేణి:
బ్రీఫ్‌లు □ వెస్ట్‌లు
క్యాజువల్స్ □ స్పోర్ట్స్
పిల్లల దుస్తులు

ఏకైక అమ్మకందార్లు:
టి.టి. కృష్ణమాచార్లి
అండ్ కంపెనీ
మద్రాసు-600 086

మీకు
ఖచ్చితంగా
సరిపోతుంది
టాన్‌టెక్స్

Anugrahas-TTI-1003-TEL

